## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 88 | శుక్రవారం, అక్టోబర్ 25, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


### ఉద్యోగుల డీఏ బకాయిలపై

# త్వరలో నిర్ణయం

**భట్టితో చర్చించి చెబుతానన్న సీఎం రేవంత్.. ఉద్యోగ ఐకాసతో ముఖ్యమంత్రి సుదీర్ఘ భేటీ**


- మార్చి దాకా ఆర్థిక అంశాలపై ఒత్తిడి తేవొద్దు.. ఇతర సమస్యలపై భట్టి నేతృత్వంలో కమిటీ
- దీపావళి తర్వాత కమిటీ సమావేశమవుతుంది.. ఆర్థికేతర అంశాలన్నీ సానుకూలంగా చేస్తాం
- జీవో 317పై క్యాబినెట్‌లో చర్చించి చెబుతాం.. ధర్నాలు చేస్తే కేసులు, అరెస్టులు ఉండవు
- ఉద్యోగ సంఘాల నేతలతో సీఎం వ్యాఖ్యలు.. 13 ఏళ్ల తరువాత ఐకాసతో సీఎం భేటీ ఇదే
- డిసెంబరు 9 నుంచి ఉద్యోగ ఆరోగ్య బీమా.. నేడు సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

హైదరాబాద్, అక్టోబరు 24 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుక్రవారం తీపి కబురు వచ్చే అవకాశం ఉంది. ఉద్యోగుల డీఏ బకాయిలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించి శుక్రవారం నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉద్యోగులకు రావాల్సినవి ఐదు డీఏలు పెండింగులో ఉండగా, గరిష్ఠంగా రెండు డీఏలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. ఉద్యోగుల ఇతర సమస్యలను కూడా చర్చించి, తక్షణ పరిష్కారం చూపేందుకు భట్టి నేతృత్వంలో మరో ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సభ్యులుగా, ప్రత్యేక ఆహ్వానితుడిగా ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఉంటారని

(మిగతా 2వ పేజీలో)



# ఇలాంటి వాడితో రాజకీయ పోరాటం చేస్తున్నందుకు సిగ్గుగా ఉంది: చంద్రబాబు



- జగన్ ఆస్తి వ్యవహారంపై చంద్రబాబు స్పందన
- చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని విమర్శలు
- ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటాడని ఊహించలేదని వెల్లడి

ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ఆస్తి వ్యవహారంపై స్పందించారు. నీ మీద, అవినాశ్ మీద ఏమీ మాట్లాడకూడదా.... చెల్లికి ఆస్తి ఇవ్వడానికి ఇలాంటి కండిషన్ పెడతావా? అని మండిపడ్డారు. చిల్లర రాజకీయాలు చేసే ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటాడని ఊహించలేదని అన్నారు. ఛీ ఛీ... ఇలాంటి వాడితో రాజకీయ పోరాటం చేస్తున్నందుకు సిగ్గుగా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తల్లి మీద కోర్టుకు వెళ్లింది

(మిగతా 2వ పేజీలో)

## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఖన్నా

- జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
- నవంబర్ 11న సీజేఐగా ప్రమాణ స్వీకారం
- నవంబర్ 10న ముగియనున్న జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం



2లో

## ఒకటి, రెండేళ్లు జైలుకు వెళ్లడానికైనా సిద్ధమే

- కాంగ్రెస్ నేతలు పెట్టే కేసులకు భయపడం
- పోలీసులు, అధికారులు.. అతి చేస్తే ఊరుకోం
- కాంగ్రెసోళ్లను ఉరికించి కొట్టే రోజులు దగ్గర్లోనే
- ఆ పార్టీ మోసాలను మహారాష్ట్రలోనూ చెప్పండి
- ఆదిలాబాద్ రైతు పోరుబాట సభలో కేటీఆర్



ఆదిలాబాద్, అక్టోబరు 24 : "అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. పోలీసులు తొందరపడి ఆగం కావద్దు.. న్యాయం, ధర్మం ప్రకారం పని చేయండి.. వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే.. ఎవరినీ వదిలి పెట్టేది లేదు.. పోలీసులైనా, అధికారులైనా అతి చేస్తే ఊరుకోం. పేర్లు రాసిపెట్టుకుని మరీ అధికారంలోకి రాగానే మిత్తితో సహా చెల్లిస్తాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించిన రైతు పోరుబాట సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు పెట్టే కేసులకు భయపడబోమని, అవసరమైతే ప్రజల కోసం రెండేళ్లు జైలుకు వెళ్లడానికైనా

(మిగతా 2వ పేజీలో)



2లో

## మంత్రి లోకేశ్ చొరవ... ఏపీలో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు సెరెంటికా గ్లోబల్ సిద్ధం

- ముంబయిలో లోకేశ్ బిజీ బిజీ
- సెరెంటికా గ్లోబల్ సంస్థ ప్రతినిధులతో సమావేశం
- ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన సెరెంటికా



2లో

## కాంగ్రెస్‌కు ఏటీఎంలా 'మూసీ పునరుజ్జీవం'

- పేదల ఇళ్లను కూల్చివేయడం దుర్మార్గం:బండి సంజయ్
- నేడు ఇందిరా పార్కు వద్ద బీజేపీ మహాధర్నా

## కూల్చివేతల బాధితులు కోర్టుకెళ్లొచ్చు: సుప్రీం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ఆస్తుల కూల్చి వేతల కారణంగా నష్టపోయిన బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని గురువారం సుప్రీంకోర్టు తెలిపింది. న్యాయ స్థానం ఆదేశాలను కాదని ఆస్తులను కూల్చి వేసిన రాష్ట్ర ప్రభుత్వాలపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టడానికి మాత్రం నిరాకరించింది. సుప్రీంకోర్టు అనుమతి లేకుండా

(మిగతా 2వ పేజీలో)





## అమరావతికి రైలు మార్గం

**ఎర్రుపాలెం-నంబూరు మధ్య 57కి.మీ మార్గం.. 2,245కోట్లతో ఆమోదించిన కేంద్రం**

# ఉద్యోగుల డీఏ బకాయిలపై త్వరలో నిర్ణయం



చెప్పారు. ఈ కమిటీ దీపావళి తరువాత ఉద్యోగులతో శాఖల వారీగా సమావేశం అవుతుందని, ఆర్థికేతర అంశాలను వెంటనే పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. గురువారం ఆయన, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి రెండు బృందాలుగా వచ్చిన ఉద్యోగ సంఘాల నేతలతో పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గురువారం సమావేశమయ్యారు. తొలి బృందంలో 45 మంది రాగా, రెండో బృందంలో 20 మంది వచ్చారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రతిపాదించిన 50 డిమాండ్లపై ఆయా సంఘాల ప్రతినిధుల వాదనలు ఓపికగా విన్నారు. పదమూడేళ్ల తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి సుదీర్ఘ సమయం ఉద్యోగ సంఘాల నేతలతో కూర్చొని చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఉద్యోగులు తీసుకొచ్చిన ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసం పెంచేందుకే ఒకటో తేదీన వేతనాలు ఇస్తున్నామని ప్రస్తావించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ సమావేశం అందుకు తొలిమెట్టని చెప్పారు. ఐదు డీఏలు పెండింగులో ఉన్నాయని ఉద్యోగులు సీఎం దృష్టికి తెచ్చారు. నాలుగు ఇవ్వాలని కోరారు. తక్షణం మూడైనా ఇవ్వాలని పట్టుబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని, ఉద్యోగులు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రతి నెలా రూ.22 వేల కోట్ల ఖర్చులు ఉంటే ప్రభుత్వ రాబడి రూ.18 వేల కోట్లే ఉందని ప్రస్తావించారు. ఆదాయం తగ్గిందని, రూ.4 వేల కోట్ల లోటు ఉందని ఆర్థిక పరమైన ఇబ్బందులను ఉద్యోగులకు వివరించారు. నెలవారీ వేతనాలకు రూ.6,800 కోట్లు, అప్పులకు వడ్డీలు చెల్లించేందుకు రూ.6,500 కోట్లు ఇవ్వాల్సి వస్తోందని గుర్తు చేశారు. కొత్తగా ఉద్యోగులు రావడం, జీఎస్టీ, ఎక్సైజ్ ఆదాయం ఆశించిన మేర పెరగక పోవడం, రైతుల రుణ మాఫీ చెల్లింపులు, ఇంకా కొన్ని హామీలు అమలు చేయాల్సి ఉండటం వంటివి ఉద్యోగుల దృష్టికి తీసుకొచ్చారు. వచ్చే ఏడాది మార్చి వరకు ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఉద్యోగులు చెబుతున్నారు. ఐకాస 50 డిమాండ్లలో ఆర్థికేతర అంశాలన్నీ పరిశీలించి ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. 317 జీవోకి సంబంధించి కూడా నివేదిక అందిందని, దానిపై ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను తీసుకుంటామని చెప్పారు. మంత్రివర్గ ఉపసంఘం సీల్డ్ కవర్‌లో ఇచ్చిన నివేదిక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద ఉందని, ఉద్యోగులు కూడా ఆ నివేదికపై చర్చించి తమ అభిప్రాయాలు తెలపాలని కోరారు. 26న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సమావేశం ముగిసిన తర్వాత ఉద్యోగ సంఘాల నేతలు డీఏ ప్రకటన గురించి మరోసారి సీఎంను, భట్టిని అడిగారు. గరిష్ఠంగా రెండు డీఏల వరకు ప్రయత్నం చేయొచ్చని భట్టి సీఎంకు సూచించారు. రెండింటికైనా ప్రభుత్వం కట్టుబడాలని ఒకరిద్దరు నేతలు అన్నారు. అందుకు సీఎం, డిప్యూటీ సీఎం సుముఖంగానే కనిపించారని, శుక్రవారం ప్రకటనలో రెండు డీఏలు ఉంటాయని ఉద్యోగ సంఘాల నేతలు భావిస్తున్నారు.

# మంత్రి లోకేశ్ చొరవ...
# ఏపీలో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు సెరెంటికా గ్లోబల్ సిద్ధం

### ముంబయిలో లోకేశ్ బిజీ బిజీ
### సెరెంటికా గ్లోబల్ సంస్థ ప్రతినిధులతో సమావేశం
### ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన సెరెంటికా

వేదాంత గ్రూప్ అనుబంధ సంస్థ సెరెంటికా గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రతినిధులతో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ముంబయిలోని సంస్థ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో 10 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల నిర్మాణానికి తమ సంస్థ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. మంత్రి లోకేశ్ స్పందిస్తూ... 2030 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యసాధన కోసం సెరెంటికా గ్లోబల్ వంటి కార్పొరేట్లు, ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించాలని తాము భావిస్తున్నట్లు లోకేశ్ వివరించారు.



# అమరావతికి రైలు మార్గం

### ఎర్రుపాలెం-నంబూరు మధ్య 57కి.మీ మార్గం..
### 2,245కోట్లతో ఆమోదించిన కేంద్రం



న్యూఢిల్లీ, గుంటూరు, అక్టోబరు 24 : అమరావతి 2.0. ఆరంభంలోనే కేంద్రం శుభవార్త చెప్పింది. రాజధాని అమరావతి రైలుమార్గానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ. 2,245 కోట్లు మంజూరు చేసింది. గురువారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం రైల్వే నిలయంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్....కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాసతో కలిసి తెలుగు మీడియాతో మాట్లాడారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయలతో మాట్లాడారు. రాబోయే నాలుగేళ్లలో అమరావతి రైలు మార్గాన్ని పూర్తిచేస్తామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

"అమరావతి రాజధాని నిర్మాణం అనేది ఏపీ ప్రజల కలల ప్రాజెక్టు. అందుకే.. ఈ నగరాన్ని రైల్వేతో అనుసంధానం చేయాలని నిర్ణయం తీసుకున్నాం. నవ్యాంధ్ర తొలి సీఎంగా అప్పట్లోనే చంద్రబాబు.. అమరావతికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అది ఇప్పుడు, కూటమి ప్రభుత్వంలో సాకారం అవుతోంది" అని పేర్కొన్నారు. ఈ రైలుమార్గం నిర్మాణంతో అమరావతికి దేశంలోని అన్ని రాష్ట్రాలతో కనెక్టివిటీ వస్తుందని పేర్కొన్నారు. వాస్తవానికి, రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులను పురోగతిలోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే పలు సమీక్షలు నిర్వహించారు. కేంద్ర రైల్వేమంత్రితో అనేక దఫాలు చర్చించారు. వీటన్నింటి ఫలితంగా అమరావతి మీదుగా ఎర్రుపాలెం – నంబూరు మధ్య నూతన రైలుమార్గాన్ని కేంద్ర కేబినెట్ ఎకనామిక్ ఎఫైర్స్ కమిటీ ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున ఈ రైలుమార్గం నిర్మాణం జరగనుంది. దీని వలన 19 లక్షల మానవ పనిదినాలు జనరేట్ అవుతాయని, ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి తెలిపారు.

**కొండపల్లికి మినహాయింపు**

ఖమ్మం జిల్లా మధిరలోని ఎర్రుపాలెం – నంబూరు (అమరావతి) రైలుమార్గంలో కొండపల్లి రిజర్వు అటవీ ప్రాంతం కలవకుండా జాగ్రత్తలు తీసుకొన్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. పరిటాల వద్ద మల్టీమోడల్ కార్గో టెర్మినల్ నిర్మిస్తామని, దీని వల్ల సరుకు రవాణాకు అదొక హబ్‌గా మారుతుందన్నారు. పర్యావరణహితంగా ఈ రైలుమార్గం నిర్మాణం చేస్తారు.

**కృష్ణానదిపై వంతెన నిర్మాణం**

అమరావతి రైలుమార్గంలో 3.2 కిలోమీటర్ల పొడవున కృష్ణానదిపై వంతెన నిర్మిస్తారు. కొత్తపల్లి – వడ్డమాను గ్రామాల మధ్య దీనిని ఏర్పాటు చేస్తారు. హౌరా – చెన్నై మార్గంలో ఇప్పటికే ఉన్న బ్రిడ్జికి సమాంతరంగా మరొక బ్రిడ్జి అందుబాటులోకి వస్తుంది. ఇది ఎంతో క్లిష్టమైన పని అయినప్పటికీ రైలుమార్గంతో పాటే బ్రిడ్జీ నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నట్లు రైల్వే మంత్రి పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఏటీఎంలా 'మూసీ పునరుజ్జీవం'

### పేదల ఇళ్లను కూల్చివేయడం దుర్మార్గం:బండి సంజయ్
### నేడు ఇందిరా పార్కు వద్ద బీజేపీ మహాధర్నా

హైదరాబాద్, అక్టోబరు 24 : "మూసీ పునరుజ్జీవం" ప్రాజెక్టును కాంగ్రెస్.. ఏటీఎంలా వినియోగించుకోవాలనుకుంటోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట ఎలా అడ్డగోలు దోపిడీకి పాల్పడిందో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే కాంగ్రెస్ సర్కారు తంటాలు పడుతోందని.. ఈ పరిస్థితుల్లో మరో రూ.లక్షన్నర కోట్ల అప్పు చేసి మూసీ పునరుజ్జీవం పేరుతో పేదల ఇళ్లను కూల్చాలనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. "నాబార్డ్ ఇచ్చిన ఆల్ ఇండియా రూరల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఒక్కో కుటుంబంపై సగటున రూ.1,29,599 అప్పు ఉంది. ఇది, జాతీయ సగటు కంటే రూ.40 వేలు ఎక్కువ. దేశంలోనే అత్యధికం. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదు. కానీ ప్రజలపై మోయలేని అప్పులు మోపి, పేదల ఇళ్లను కూల్చివేయడం సరికాదు"అని సంజయ్ పేర్కొన్నారు. మూసీ బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ శుక్రవారం ధర్నాచౌక్ వద్ద బీజేపీ నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సంజయ్ పిలుపునిచ్చారు.



# ఇలాంటి వాడితో రాజకీయ పోరాటం చేస్తున్నందుకు సిగ్గుగా ఉంది: చంద్రబాబు

నువ్వు... చెల్లిని రోడ్డు మీదికి లాగింది నువ్వు... ఇవన్నీ నువ్వు చేసి, డైవర్షన్ పాలిటిక్స్ అని మా మీద పడి ఏడుస్తున్నావు అంటూ విమర్శించారు. మీ కుటుంబ విషయాలతో మాకేంటి సంబంధం? అని ప్రశ్నించారు. భర్త సంపాదించిన ఆస్తిలో మొదటి హక్కు భార్యకు రాదా? మీ తల్లిని నువ్వు కోర్టుకు లాగి, అందుకు మేమే కారణమంటే ఎలా? అని చంద్రబాబు నిలదీశారు. విలువలు లేని రాజకీయం చేస్తూ, అందులో హీరోయిజం చూపించాలని జగన్ అనుకుంటున్నాడు... ఇలాంటి వాళ్లను ఆదర్శంగా తీసుకోవద్దని మీ పిల్లలకు చెప్పండి అని వ్యాఖ్యానించారు. ప్రపంచం ముందుకు పరిగెడుతోందని, ఇంకా ఈ విలువలు లేని మనుషుల గురించి మనం ఆలోచిస్తూ ఉండడం ఎందుకని చంద్రబాబు పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు తిండిపెట్టవని, చెత్త రాజకీయాలు ప్రజలను కాపాడవని అన్నారు. విలువలు లేని వ్యక్తులు సమాజానికి చేటు అని, ఇలాంటి చెత్త రాజకీయాలు చేసే వారిని ప్రజలు మర్చిపోవాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో తనను స్వేచ్ఛగా బయట తిరగనివ్వలేదని చంద్రబాబు ఆరోపించారు. "ఇప్పుడు నువ్వు స్వేచ్ఛగా తిరుగుతున్నావు కదా... నిన్నేమైనా నిలువరించామా మేము? నాకు చేతకాదనుకున్నావా? నాకు రాజకీయాలు తెలియవా? నిన్ను నిలువరించడం నాకు ఒక్క నిమిషం పని" అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఒకటి, రెండేళ్లు జైలుకు వెళ్లడానికైనా సిద్ధమే

సిద్ధమేనని ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులు చట్ట ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. హైడ్రా పేరుతో ఇళ్ల నిర్మాణాలను కూల్చివేయడం, కడుపు కాలి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలు తిరగబడి కాంగ్రెస్ వాళ్లను ఊళ్లలో ఉరికించి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. రుణమాఫీ చేయడం లేదని ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టారన్నారు. అలాంటప్పుడు కల్యాణలక్ష్మి కింద నగదుతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పి.. మోసం చేసిన సీఎంపై కేసులు ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పినా.. ఇప్పటికీ రాలేదన్నారు. రైతు భరోసా ఇస్తామని చెప్పిన సీఎం కుర్చీకే భరోసా లేదన్నారు. బీసీ సబ్‌ప్లాన్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యువ మహిళా డిక్లరేషన్, 2లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైందని ప్రశ్నించారు. త్వరలోనే మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ మోసాలను అక్కడి వాళ్లకు కూడా చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వాస్తవానికి కాంగ్రెస్, బీజేపీ రెండూ తోడు దొంగలేనన్నారు. ఎన్నికల సమయంలో సీసీఐని పునరుద్ధరిస్తామని చెప్పిన బీజేపీ.. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు దందాలు చేస్తూ చందాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్రంలో జుమ్లా ప్రధాని.. రాష్ట్రంలో హౌలా సీఎం ఉన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అంటే.. భారత రాష్ట్ర సమితి కాదని.. భారత రైతు సమితి అని, పార్టీ శ్రేణులు రైతుల పక్షాన పోరాడాలని కార్యకర్తలకు సూచించారు.

# కూల్చివేతల బాధితులు కోర్టుకెళ్లొచ్చు: సుప్రీం

ఇళ్లను కూల్చివేయొద్దన్న ఆదేశాలను ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ ప్రభుత్వాలు పాటించలేదని, వాటిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ పి.కె.మిశ్ర, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌ల ధర్మాసనం పరిశీలించింది. బా?ధితులు కాకుండా వేరే వ్యక్తి ఈ పిటిషన్ వేయడంతో స్వీకరించడానికి నిరాకరించింది. బాధితులు స్వయంగా కోర్టుకు రావచ్చని, ధర్మాసనాలు వాటిపై విచారణ జరుపుతాయని పేర్కొంది.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఖన్నా

### జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
### నవంబర్ 11న సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయనున్న జస్టిస్ ఖన్నా
### నవంబర్ 10న ముగియనున్న జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. సంజీవ్ ఖన్నా నవంబర్ 11న సీజేఐగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ వెల్లడించారు. ప్రస్తుత సీజేఐ డీవై చంద్రచూడ్ పదవీ కాలం నవంబర్ 10న ముగియనుంది. దీంతో జస్టిస్ ఖన్నా పేరును చంద్రచూడ్ సిఫార్సు చేయగా... రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో వచ్చే నెల 11వ తేదీన సుప్రీంకోర్టు 51వ సీజేఐగా జస్టిస్ ఖన్నా బాధ్యతలు స్వీకరించనున్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా 2025 మే 13వ తేదీ వరకు సీజేఐగా కొనసాగుతారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. తీస్‌హజారీ జిల్లా కోర్టు, హైకోర్టు, ట్రైబ్యునళ్లలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2005లో ఢిల్లీ హైకోర్టులో అదనపు జడ్జిగా నియమితులయ్యారు. 2006లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

# 95 విమానాలకు బెదిరింపులు

### పది రోజుల్లో 250కిపైగా.. అత్యధికం
### ఒకే సోషల్ మీడియా ఖాతా నుంచి వస్తున్నట్లు గుర్తింపు
### ఒట్టివేనని తేలుతుండటంతో విమానాల మళ్లింపు బంద్!
### నిందితుల వివరాలివ్వాలని ఎక్స్, మెటాలను కోరిన కేంద్రం



న్యూఢిల్లీ, అక్టోబరు 24: విమానాలకు బాంబు బెదిరింపులు ఆగటం లేదు. గురువారం ఒక్కరోజే 95 విమానాలకు బెదిరింపులు వచ్చాయి. వీటిలో ఇండిగో, ఎయిరిండియా, విస్తారా, స్పైస్‌జెట్, అలయెన్స్ ఎయిర్, ఆకాశ ఎయిర్ కంపెనీలకు చెందిన విమానాలున్నాయి. నాలుగు విమానాలు హైదరాబాద్ నుంచి రాకపోకలకు సంబంధించినవి. వీటితో కలిపి గత 11 రోజుల్లో మొత్తం 250కిపైగా విమానాలకు ఈ రకమైన హెచ్చరికలు వచ్చినట్లు తేలుతోంది. ఇవన్నీ కూడా దాదాపుగా సోషల్ మీడియా వేదికలుగానే వస్తున్నాయి. అన్నీ ఒట్టివేనని రుజువుతున్నాయి. ఈ ఘటనల నేపథ్యంలో ఢిల్లీ, ముం బయిల్లో పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. కాగా.. బెదిరింపుల వల్ల తమ విమానాలను వేటినీ మళ్లించలేదని ఎయిరిండియా అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, ఈ బెదిరింపుల్లో అత్యధికం ఒకే సోషల్ మీడియా ఖాతా (హ్యాండిల్) నుంచి వస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. దీంతో సదరు హ్యాం డిల్ నుంచి వస్తున్న బెదిరింపులను తీవ్రంగా తీసుకోనవసరం లేదని, విమానాలను దారి మళ్లించవద్దని తాజా నిబంధనల్లో అధికారులు పేర్కొన్నట్లు సమాచారం.





## ఘనంగా పవన్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24 ( పామిడి ) యువనాయకులు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికారి, ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం, శాసనసభ్యులు కె ఈ శ్యామ్ బాబు ముఖ్య అతిధిగా విచ్చేసి జితేంద్ర గౌడ్ క్యాంప్ కార్యాలయం నందు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.పవన్ గౌడ్ చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే గుంటకల్ టిడిపి కార్యకర్తలు అక్క చెల్లెమ్మలు అందరు శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యార్థులకు ఫీజురీయంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి

### బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్

చిగురుమామిడి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24:పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ ను వెంటనే విద్యార్థులకు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న రూ.3వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.తక్షణమే విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఒకటని శ్రీనివాస్ విమర్శించారు.ఈ సమావేశంలో తాళ్లపల్లి రవీందర్ గౌడ్,చంద్రయ్య, రాజయ్య ఉన్నారు.



## భవన నిర్మాణ కార్మికులకు ఉచిత నైపుణ్యభివృద్ధి శిక్షణ

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ – 24 తొర్రూర్ మండలంలోని రైతు వేదికల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ జాతీయ నిర్మాణ రంగ సంస్థ ద్వారా భవన నిర్మాణ రంగంలో పనిచేయుచున్న 18–45 సం"ముల యువతి యువకులకు ఉచితంగా 15 రోజులు వృత్తి పరమైన నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వబడును, ఈ శిక్షణ తరగతుల్లో కోర్సులు మిషన్. బిల్డింగ్ వర్క్. మార్బుల్ . గ్రానైట్ లైట్ ఫ్లోరింగ్. ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ శిక్షణ తరగతులు ఇవ్వబడును. శిక్షణ సమయంలో ఉచిత మధ్యాహ్నం భోజన సదుపాయం కలదు. ఉచిత యూనిఫామ్ సేఫ్టీ హెల్మెంట్ ఇవ్వబడును. స్టియిపండ్ రోజుకు రూ " 300/– చొప్పున 15 రోజులకు లేబర్ డిపార్ట్ మెంట్ ద్వారా రూ " 4500/– లు ఇవ్వబడును. శిక్షణ అనంతరం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ స్కిల్ సర్టిఫికెట్ 80 శాతం అటెండెన్స్ ఉన్నవారికి ఇవ్వబడును. బ్యాగ్ కూడా ఇవ్వబడును. తొర్రూర్ మండలంలోని భవన నిర్మాణ 40మంది శిక్షణ తరగతులు తీసుకుంటున్నారు. సెంటర్ ఇంచార్జి శ్రీనివాస్ వేణుగోపాల్




## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తొర్రి హరికృష్ణ కుమారుడు మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్.వారితోపాటు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆస్తుల పైనే పడుతున్నాయిఅందరి కళ్ళు.

జనసముద్రం అక్టోబర్ 24 బ్యూరో చీఫ్ టిజి ఎపీ శ్రీరాముడు జన్మించిన అయోధ్య మొదలు భక్త రామదాసు నిర్మించిన భద్రాచలం రాముని ( ఆస్తులు) భూములు అపహరించడానికి అందరికల్లు శ్రీరాముని ఆస్తులపైనే ఉంటాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో శ్రీరాముని గుడులు అధికంగానే ఉంటాయి. రామ భక్తులైన దాతలు రామాల యాల నిర్వహణ కోసం భూములు మరియు ఇతర రూపాలలో రామాలయాలకు దానంగా ఇస్తుంటారు. రాముని పై భక్తి గల దాతలు ఉన్నట్లే రామాలయ భూములు అక్రమ పద్ధతులను స్వాధీనం చేసుకునే అక్రమార్కులు కూడా అధికంగానే కనిపిస్తుంటారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి హక్కుభుక్తంలో ఉన్న సుమారు ఒక వెయ్యి ఎకరాలకు పైగా భూములు ఇతరుల స్వాధీనంలోనే ఉన్న విష యం అందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉండగా రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాం పూర్ లో వేం చేసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారికి చెందిన వందలాది ఎకరాల భూమి న్యాయవిరుద్ధంగా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తున్నది. భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థా నానికి చెందిన భూముల పై సర్వహక్కులు రామాల యానికే ఉన్నాయని ఆ భూములు భద్రాచలం రామాలయానికే చెందుతాయని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం అనేకమార్లు తీర్పులిచ్చినప్పటికీ, పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న ఈ భూములపై ఇప్పటికి వివాదాలను నడుస్తూ రామాలయానికి భూములపై తగు ఆదాయాలు రావడం లేదు. భద్రాచలం రామాలయం భూములపై ఈ మధ్యనే దేవస్థానం వారికి ఆక్రమణదారులకు రామాలయ భూముల వద్దని ఒకరిని ఒకరు నెట్టి వేసుకునే పరిస్థితులు రావడం కూడా జరిగింది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపూర్ లోని శ్రీసీతారామచంద్ర స్వామి



వారి దేవాలయం భూములు ఇతర అవసరాలకు ఉపయోగించ రాదని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం తీర్పు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయలు విలువ చేసేవందలాది ఎకరాలు హైకోర్టు ధర్మాసనం తీర్పుకు వ్యతిరేకంగా గత ప్రభుత్వ హయాంలో ఇతర సంస్థలకు కట్టబెట్టినట్లు తెలుస్తుంది. కోట్లాదిమంది భక్తులు ఆరాధించే దేవాలయాల భూములను కోర్టు తీర్పుల ప్రకారం దేవాలయాల భూములు ఆయా దేవస్థానాలకు చెందే రెండు తెలుగు రాష్ట్రల ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు

( జనసముద్రం న్యూస్ కరీంనగర్) ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటు కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి గురువారం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరిల్ల రతన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దివంగత నేత జగపతి రావు గారి విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని కోరారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా తాము మీ ప్రతిపాదన తమరికి సమర్పిస్తున్నామని వివరించారు , వెలిచాల జగపతి రావు గారు, 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా, మరియు 1978 నుండి 1984 వరకు శాసనమండలి సభ్యులుగా పనిచేశారని తెలిపారు. 1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుంచి మరోసారి శాసనసభ్యుడిగా పనిచేశారని వివరించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎంతో మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు ఆయన్ను ప్రజాబంధుగా గౌరవించారని, పేదల కోసం నిరంతరం హరితపించిన మహా నేత జగపతిరావు అని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని వినతి పత్రంలో పేర్కొన్నారు.



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏదేని యోగ్యమైన ప్రదేశంలో కరీంనగర్ ప్రజలకు అత్యుత్తమ సేవలందించిన మహా నాయకులు జగపతిరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్, మాజీ నగర ప్రధాన కార్యదర్శి సరిళ్ళ రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి శ్యామ్, పులి నరసింగం, కాసారపు కిరణ్, గండి గణేష్, పెద్ది రవి తదిరులు ఉన్నారు.

# మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

### ముఖ్య అతిథి మందకృష్ణ మాదిగ

### ఎంఎస్పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ

### - జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ.

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 24 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో యాతాకుల రాజన్న మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఎంఎస్పి, ఎమ్మార్పియాస్ నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంఎస్పి జిల్లా నాయకులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పాల్వాయి బాలయ్య మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగినది .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యం యస్ పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న ఎంఆర్పీఎస్ అధ్యక్షులు చింత వినయ్ మాదిగ లు హాజరై మాట్లాడుతూ.... రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ..మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారన్నారు తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు ఐతదని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారని . కానీ,రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు . దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం ఐతదని మాదిగలు ఎంతో సంతోషించారు అన్నారు.రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు . విద్యా శాఖ తన పరిధిలోని



ఉన్నదని . ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదన్నారు ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువ అన్నట్లుమల్లిఖార్జున్ ఖర్గే ,కొప్పుల రాజు ను చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడన్నారు రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడని మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 29 న ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రం లో జరిగే మాదిగల ధర్మ యుద్ధం సదస్సును మాదిగ,మాదిగ ఉప, ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో..... వి హెచ్ పి యస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం ఎంఆర్పీ ఎస్, ఎంఎస్పీ నాయకులు చెడిపాక గంగరాజు మాదిగ,బుర్రి శ్రీనివాస్ మాదిగ, మిట్టగడుపుల సతీష్ మాదిగ,యం ఇ యఫ్ నాయకులు సూరారపు తిరుమలేష్ మాదిగ,రాజు మాదిగ, మనోజ్ కుమార్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



## గంగారం మండల కేంద్రములో ఘనంగా

## కొమురం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు భారీ ర్యాలీ

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం అక్టోబర్ 24 గంగారం మండల కేంద్రము లో ఈ రోజు కొమురం భీమ్ 84 వ వర్ధంతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు..ఆదివాసీ నాయకులు విద్యార్థులు మహిళలు యూత్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కొమరం భీమ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్కా యాదగిరి మాట్లాడుతూ.ఆదివాసీల ఆశాజ్యోతి వీరుడు నిజాం నవాబుల కాలంలో వారి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సువర్ణపాక పాపారావు ఆశ్రమ హై స్కూల్ పీజీహెచ్ఎమ్ కల్తీ కాంతారావు తుడుం దెబ్బ దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్కా యాదగిరి తుడు%శీ% దెబ్బ గంగారం మండల అధ్యక్షులు సువర్ణపాక రత్నం మహబూబాబాద్ జిల్లా ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షులు ముడిగ రాంచందర్ గంగారం మండల ఉద్యోగ సంఘం అధ్యక్షులు మొలకం లక్ష్మి నర్సు.కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్.ఎమ్మార్పీఎస్ మరియు గంగారం మండల విలేఖర్ల సంఘం నుండి రిపోర్టర్ మెంతి నీ సురేష్.ఉద్యోగ సంఘం నాయకులు సుంచ మహేందర్ శ్రీను జే.వెంకటేశ్వర్లు ఎస్.సమ్మయ్య పి.రాంబాబు ఎమ్.సుధాకర్ పర్శకా వీరాస్వామి బుర్కా శ్రీరాములు జే.సాంబయ్య ఎస్.ఆనందు రణధీర్ చింత రవి భరత్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాలలో సెమినార్.

యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిః భువనగిరి పట్టణం బంజారాహిల్స్ లోని శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాల లో సెమినార్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా 21,నుండి 27- వరకు వారోత్సవాలు ఉన్నాయని మొబైల్ వాడకం అనే టాపిక్ పైన వ్యాసరచన పోటీలు ఉన్నాయని నిర్వాహకులు భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని అలా వాడకూడదని, వాటి వల్ల వచ్చే లాభాలను మరియు నష్టాలను వివరంగా తెలియజేశారు. భువనగిరి పట్టణ టౌన్ ఎస్ఐ బి కుమారస్వామి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటించి తల్లిదండ్రులకు కళాశాలకు సహకరించాలని కోరారు. సామాజిక కార్యకర్త మరియు లుంబిని గ్రూపు విద్యాసంస్థల అడ్వైజర్ బాలేశ్వర్ మాట్లాడుతూ మొబైల్ వాడకం ఆరోగ్యానికి మంచిదికాదు అని నేను స్మార్ట్ ఫోన్ వినియోగించనని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని ఏ విషయం నైనా సరళంగా ముగించాలని, సుధీర్ఘంగా మాట్లాడితే ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి అధ్యాపకులు యాకూబ్, రామకృష్ణ, వీరయ్య, శ్రీకాంత్, మల్లేష్, మోయిన్, శ్యాం కుమార్, నాగ మల్లేష్, అశోక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగ నోట్ల,ఉసికే వ్యభిచారీ గ్యాదారి

# కిషోర్ నీ మాటలు ఆపు.లేదంటే నాలుక కోస్తాంబిడ్డ

**"మంత్రి కోమటిరెడ్డి పై మాట్లాడే నైతిక హక్కు గాదరి కిషోర్ కి లేదు**

**మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన -బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తన మంత్రి పదవిని త్యాగం చేసి అనాడు తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని నిరంతరం కష్టపడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఇసుక మాఫియా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ హెచ్చరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని, లేకపోతే నల్లగొండ ప్రజలు చెప్పులతో తగిన బుద్ధి చెప్పే అవకాశముందని హెచ్చరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి తోపాటు పేద ప్రజల ఆపదలో ఉన్నప్పుడు మహెూన్నత మనసుతో ఆర్థికంగా ఆదుకుంటున్నా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అభ్యంతరాస్పద వ్యాఖ్యలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో గాదరి కిషోర్ కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన ఇసుక మాఫియా గురించి ప్రజలకు తెలియదా నీ అసలు రంగు బయటపెట్టితే నల్లగొండ జిల్లాలో ప్రజలు తిరగనివ్వరు అని హెచ్చరించారు. ఎస్ సి రిజర్వుడ్ స్థానం లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నువ్వు దళిత సోదరులను కంటికి రెప్పలా కాపాడుతూ వాళ్ళన్ని కళ్ళల్లో పెట్టుకోని చూసుకోవాలసింది పోయి, నీ అవినీతిని అక్రమార్జను ప్రశ్నించిన అభ్యాగ్యులను, నీతొత్తు లతో దాడి చేయించి దళిత ద్రోహి గా చరిత్ర లో నిలిచిపోయిన విషయాన్ని నువ్వు మార్చిపోయినా మేము మర్చిపోలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ పైన, కాంగ్రెస్ పార్టీ నాయకులపైన అసత్యపు వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మిమ్మలన్నీ ఊర్లల్లో అడుగుపెట్టనీయరని సామాన్య జనం మీ పైన తిరుగుబాటు చేయడం ఖాయం అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి తోపాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి మాట్లాడే అర్హత గాదరి కిషోర్ కుమార్ కి లేదని మరోసారి కుక్కలాగా అరిస్తే ఈసారి కుక్కకు చెప్పు దెబ్బ అనే పద్ధతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంటుందని హెచ్చరించారు.

# అభివృద్ధికి విడుదలైన నిధులను విడుదల చేయాలి.

**రావిరాల పెద్ద చెరువు పనులను పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



మహేశ్వరం, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 24:

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి గతంలో విడుదలైన నిధులను వెంటనే మంజూరు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రావిరాల పెద్ద చెరువు వద్ద జరుగుతున్న సుందరీ కరణ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చైర్ పర్సన్ భారీగల హేమలత రాజు గౌడ్ తో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి విడుదలైన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆమె అన్నారు. గ్రామాలలో నిధులు లేక పెండింగ్ లో ఉన్న పనులన్నీ వెలవెల పోతున్నాయని ఆమె తెలిపారు. గతంలో విడుదలైన నిధులను నియోజకవర్గం అభివృద్ధికి వెంటనే విడుదల చేయాలని ఆమె అన్నారు. ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ప్రజల కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. గత ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె సూచించారు. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఒక తులం బంగారం చొప్పున ఇవ్వాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్క హామీలు కూడా అమలు చేయడం లేదని ఆమె ధ్వజమెత్తారు. ఈ ప్రాంతానికి ఫ్యాక్స్ కాన్ లాంటి పెద్ద కంపెనీలను తీసుకొచ్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందని ఆమె అన్నారు. ఈ కంపెనీలలో చాలామందికి మహిళలకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆమె చెప్పారు. ఈ ప్రాంతం త్వరలోనే మరో హైటెక్ సిటీ గా మారనుందని గతంలోనే చెప్పామని ఆమె తెలిపారు. రావిరాల పెద్ద చెరువు ను 6.50 కోట్లతో చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. సభ కార్యక్రమంలో కౌన్సిలర్ బాకీ విలాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పేరు చెప్పి కొంతమంది టిఆర్ఎస్ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారని అనగానే కొద్దిసేపు సభలో టిఆర్ఎస్, బిజెపి నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. ఇంతలోనే ఎమ్మెల్యే అందరికీ సర్ది చెప్పడంతో లొల్లి సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ మధుమోహన్, ఫ్లోర్ లీడర్ శివకుమార్, కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, రాజమౌని రాజు, జాపాల భావన సుధాకర్, బాకీ విలాస్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రెడ్డి గళ్ళసుమన్, బాధావత్ రవి నాయక్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్, కమిషనర్ వెంకట్రావు, మేనేజర్ పర్వతాలు ,టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామేల్ రాజు, పెంట మల్ల సురేష్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జన సముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి నుండి కరీం గూడా వెళ్లే సింగిల్ రోడ్

పై వెళ్లాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు ఉద్యోగాలకు వెళ్లేవారు, వ్యాపారస్తులు, స్కూల్ బస్సులు, లారీలు మరియు ఇతర ప్రయాణికులు, కాలనీల ప్రజలు రోజుకు కొన్ని వందల వాహనాలు మరియు టూవీలర్ వాహనాల పై ప్రయాణిస్తున్నారు ఇది చాలా రోజుల నుండి రోడ్డు గుంతలు ప డి అద్వానంగా తయారయింది రోడ్డు దిగి రోడ్డు ఎక్కాలంటే ఆ గుంతలోనే పడుతున్నారు కావున ఇకనైనా నాగారం మున్సిపల్ అధికారులు స్పందించి అట్టి రోడ్డుకు మరమ్మతులు లేదా కనీసం ఆ గుంతలలో మట్టి అన్న పోయించగలరని ప్రయాణికులు మరియు కరీం గూడా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## ఏకగ్రీవంగా గెలిచినా మల్కాజ్గిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 24:

రెండు సంవత్సరాల క్రితం మల్కాజ్గిరి దస్తావేజులేఖరుల సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ చేసుకొని కొనసాగుతున్న సభ్యుల యొక్క పదవీకాలం పూర్తయిన తరుణంలో మరలా ఎలక్షన్లకు తేదీలను ప్రకటించి, ఎలక్షన్స్ నిర్వహించగా 44 మంది దస్తావేజు లేఖరులు ఏకగ్రీవంగా పాత సభ్యులని ఎన్నుకోవడం హర్షణీయమని ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు తెలియజేశారు, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సభ్యులు లక్ష్మణ్ అధ్యక్షుడు, వంశీ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చేకొండా నరేష్ బాబు, సహాయ కార్యదర్శి నజీర్, కోశాధికారి ఈశ్వర్ ఎన్నుకోబడినారు. తదనంతరము కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి దస్తావేజు లేఖరులకు దస్తావేజులలో ఎటువంటి అసౌకర్యం ఉన్న వాటిని నివృత్తి చేయటమే కాకుండా వారి వారికి లబ్ధి చేకూరే విధంగా చూస్తామని తెలియజేశారు.



## సిపిఎం మహాసభలకు ముస్తాబైన బుచ్చిరెడ్డిపాలెం గ్రామం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 24,

హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ గారు లిసిపిఎం పార్టీ మధిర మండల ఎనిమిదో మహాసభ స్థానిక బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో రేపు అనగా 25 10 2024 శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది ఈ మహాసభకు పార్టీ జిల్లా రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మధిర మండలంలో ప్రజా సమస్యలపై జరిగిన పోరాటాలు రైతు యువజన కూలీల సమస్యలపై జరపాల్సిన ఉద్యమాలను సమీక్షించనున్నారు మధిర మండలంలోని ప్రతి పార్టీ సభ్యుడు ఈ మండల మహాసభకు ప్రతినిధులుగా హాజరవుతారని సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి లిమంద సైదులు తెలియజేశారు




## జన్మదిన వేడుకకు హాజరై ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన తౌర్రి హరికృష్ణ కుమారుని మొదటి జన్మదిన వేడుకకు హాజరై ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ బీబీనగర్ మాజీ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బింగి శ్రీనివాస్,ముడావత్ వీరు నాయక్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,నాయకులు చేతన్ రెడ్డి,నరసింహ చారి,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.




## నవంబర్ 3న సిపిఎం బీబీనగర్ మండల మహాసభలను జయప్రదం చేయండి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ షాదిఖానలో నవంబర్ 3న జరుగు సిపిఎం బీబీనగర్ మండల 8వ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున సిపిఎం ఆఫీసులో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్ల కాలంలో సిపిఎం చేసినటువంటి ఆందోళనలు,పోరాటాలను ఈ మహాసభల్లో చర్చించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి,ఓవల్ దాసు సతీష్,హరికృష్ణ,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.




## ల్యాండ్ విషయంలో పోలీసులను అడ్డం పెట్టుకొని ఇబ్బంది.. గుడిమెట్ల రాకేష్ రెడ్డి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 24: మేడ్చల్ జిల్లా.. ల్యాండ్ విషయంలో పోలీసులను అడ్డం పెట్టుకొని మా భూములు కబ్జా చేశారని గుడిమెట్ల రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మౌలాలిలోని తిరుమల నగర్ లో ఉండే మా 19 ఎకరాలను గుండాలను పోలీసులను అడ్డం పెట్టుకొని మాభూమిని కబ్జా చేశారని తెలిపారు. 1977లో ఈ ల్యాండ్ ను మేము రిజిస్ట్రేషన్ చేసుకున్నమని, పహాని కూడా మా పేరు మీద ఉందని అన్నారు. ఇందులో తోటను పెంచం, డైరీ నడిపించడం, క్వారీ బిజినెస్ చేశాం అని అన్నారు. మా ల్యాండ్ లోకి పోకుండా రేకులను అడ్డం పెట్టారని అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ ల్యాండ్ మేము పర్మిషన్ తీసుకుని షెడ్లు కూడా వేసుకున్నామని తెలిపారు. మున్సిపల్ కి అన్ని రకాలుగా టాక్సు కడుతున్నామని అన్నారు. ఇప్పుడు ఇందులో కొంతమంది బడా నాయకులు ల్యాండ్ విషయంలో ఇన్వాల్వ్మెంట్ అయ్యి మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2010లో మా పొజిషన్ డిస్టర్బ్ చేయాలని రెవెన్యూ వారు ప్రయత్నించారు. అయితే హైకోర్టు స్టేటస్కో ఆర్డర్ ఇచ్చి వాళ్లను డిస్టర్బ్ చేయొద్దని వక్ బోర్డు కు, ఆర్డీవోకు, ఎమ్మార్వోకు నోటీసులు జారీ చేశారు. ఇప్పుడు యూసుఫ్ బేగం కొడుకులు ఈ 300 ఎకరాలు భూమి మాదేనని బడా నాయకులను అడ్డం పెట్టుకొని వేధిస్తున్నారని అన్నారు. ఈ భూమిపై తగు చర్యలు తీసుకొని మా భూమి మాకు ఇప్పించాలని మీడియా సమక్షంలో వేడుకున్నారు..

## ఎమ్మెల్యే ఆదేశానుసారం మూసిని పరిశీలించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ బీబీనగర్:-భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం గురువారం రోజున మక్తానంతరం - పిలాయిపల్లి దగ్గర ప్రవహిస్తున్న మూసి ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,ఎంపిటిసిల ఫోరం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె బాలరాజు,మాజీ ఎంపిటిసి వీరు నాయక్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్ పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే కిశోర్ కు లేదు

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్**

తుంగతుర్తి అక్టోబర్ 24 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ.....మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే కిశోర్ కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవర్ధన్ అన్నారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనియెడల నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో.... ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగడుపుల అనూక్,కలకోట్ల మల్లేష్, కటకం వెంకటేశ్వర్లు,బొంకూరి నాగయ్య, జనార్ధన్, మాచర్ల అనిల్, మధు, సుమన్,రమేష్ ,శ్రీను,జటంగి నవీన్ లింగయ్య, అవిలయ్య, భూక్య మధు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ బాలల పరిరక్షణకమిటీ ఏర్పాటు స్పెషలాఫీసర్ వై ప్రభాకర్

జనసము ద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 24,

మధిర మండల పరిధిలోని,దెందుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్‌లివైప్రభాకర్ గారిలి ఆధ్వర్యంలో సమగ్ర బాలల సంరక్షణ పథకం మీద గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమము ముఖ్యవుద్దేశ్యము "ఆడపిల్లలను రక్షిద్దాయి ఆడపిల్లలను చదివిద్దాం "అంటే పిల్లలను ఎవరితో ఎలా మాట్లాడాలి అపరిచిత వ్యక్తులతో ఎలా జాగ్రత్తగా ఉండాలి. అనవసరం గా ఎవరు ఆడపిల్లలను తాకకూడదు అని వివరించారు. ఈ కార్యక్రమములో గ్రామ కార్యదర్శి బండి నాగేంద్రబాబు గారు ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి గారు అంగన్వాడి సూపర్వైజర్ సుజాత కుమారిమరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సామాజిక కార్యకర్త నంద్యాల. హరిప్రసాద్ గారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మువ్వా వెంకటేశ్వరరావుగారు ఏఎన్ఎం కోలా రాజేశ్వరి. రత్నమాల మరియు ఆశా కార్యకర్త తీర్థాల సత్యవతి మరియు అంగన్వాడి టీచర్లు పగిడిపల్లి సావిత్రి పగిడిపల్లి కృపమ్మ నున్నా విజయలక్ష్మి గ్రామపంచాయతీ బిల్లు కలెక్టర్ మరియమ్మ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



## ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి ఉద్రిక్తత

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియాంబర్స్ మెంట్ ను విడుదల చేయాలని భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించారు.విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పోలీసులు వారిని నిలువరించలేకపోయారు.ఎమ్మెల్యే కార్యాలయంలోకి చొచ్చుకు వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నం చేశారు.విద్యార్థులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది.విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## అంజయ్య కు అభినందనలు

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24 మహబూబబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈనెల 16వతేదీ నుండి19వతేదీ వరకు తెలంగాణస్టేట్ పోలీస్ అకాడమీ లో జరిగిన తెలంగాణ స్టేట్ 1 పోలీస్ డ్యూటీమీట్ లో భద్రాద్రి జోన్ మహబూబాబాద్ జిల్లా బీడీ టీమ్ లో పనిచేస్తున్న కే అంజయ్య సీఐడీ ఛీఫ్ శిఖాగోయల్ పోలీసుఅకాడమీ డైరెక్టర్ అభిలాషబిస్త్, అడిషనల్ డిజీ స్వాతి లక్రా చేతుల మీదుగా రూమ్ సెర్చ్ లో గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది.. ఎవరైనా విఐపిలు, వివిఐపిలు ఒకప్రదేశానికి వచ్చినప్పుడు, వాళ్ళ వుండే రూమ్ ని ఎలాంటి అనుమానాస్పద వస్తువులు ఉండకుండా చూసుకునే విధానంలో.. తెలంగాణ రాష్టం నుండి 7 జోన్లు 5 కమిషనరేట్స్ నుండి పాల్గొన్నారు.ఈ..విభాగంలో మహబూబాబాద్ జిల్లాకు అంజయ్య గోల్డ్ మెడల్ సాదించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ అంజయ్య ను ఎస్పీ ఛాంబర్ కు పిలిపించి, శాలువా కప్పి అభినందనలు తెలియజేసారు.



## అయోధ్య పురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశం

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24

మహబూబాబాద్ జిల్లా .ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, ప్రాథమిక వైద్యము వ్యాధి నియంత్రణ మరియు నివారణ లక్ష్యంగా నీతి ఆయోగ్ ఇండికేటర్ దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా పనిచేసి ప్రజలకు సేవ చేయాలని,మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రతి ఒక్కరు వారి బాధ్యతలను తప్పక నిర్వర్తించాలని, సేవ చేయడమే గొప్ప ధర్మం అని, నిబద్ధతో పనిచేయాలని, మీరు అందజేసే ప్రతి సేవ చాలా గొప్పదని, ప్రతి ఒక్కరు లక్ష్యసాధన కోసం పనిచేస్తూ మాతా మరియు శిశు సంరక్షణ సేవలలో, ప్రదానంగా సిజేరియన్ ప్రసవాలను తగ్గించుతూ, సాధారణ ప్రసవాలను పెంచాలని, గర్భిణీ లలో రక్త హీనతను తగ్గించాలని, 12 వారాలలోపే గర్భిణీ లను నమోదు చేసుకొని మూడవ మరియు నాల్గవ గర్భిణీ పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియ చేశారు. 100% చిన్న పిల్లల టీకాల లక్ష్యాలను సాధించాలని, పుట్టుకతో వచ్చే లోపాలు కానీ, రుగ్మతలను త్వరితగతిన గుర్తించి వైద్య సేవలు అందచేయాలని సూచించారు. అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ లో భాగంగా డయబెటిస్, హైపర్ టెన్షన్ మరియు క్యాన్సర్ లను గుర్తించి పూర్తి స్థాయి చికిత్స లను అందచేయాలని, అనుమానిత టిబి రోగులను 100 % గుర్తించి పూర్తి స్థాయి చికిత్సను అంద చేయాలని అన్నారు. లెప్రసీ వ్యాధి కలవారిని త్వరగా గుర్తించి వారికి చికిత్సలు అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగము, డాక్టరు సుధీర్ రెడ్డి, వైద్య అధికారి డాక్టర్ యమున, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్ వైజర్ సిబ్బంది, యం యల్ హెచ్ పి లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ లో పలు రైళ్ల హాల్టింగ్ మరియు ఇజ్జత్ పాస్ పునరుద్ధరణ చేయాలి - వినతి పత్రం ఎంపీ పోరిక బలరాం నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24 మహబూబాబాద్ పోరిక బలరాం నాయక్ సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఎంపీలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి %ఽ% సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ గారు మరియు ఎంపీలు రఘురాం రెడ్డి, కడియం కావ్య మరియు ఇతర ఎంపీలు రైల్వేశాఖ అధికారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ గారు రైళ్ల హాల్టింగ్,కొత్త రైల్వే లైన్, రైల్వే అండర్ బ్రిడ్జిలు,ఇజ్జాత్ పాస్ మరియు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మహబూ బాబాద్ రైల్వే స్టేషన్ లో తిరువనంతపురం-రప్తి సాగర్, గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్, గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్, ఏపీ ఏసీ ఎక్స్ప్రెస్, వందే భారత్ ఎక్స్ప్రెస్ కేసముద్రం రైల్వే స్టేషన్లో : గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హాల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ,సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హాల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు.రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని కోరారు.నెక్కొండ రైల్వే స్టేషన్ లో ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, శాతవాహణ ఎక్స్ప్రెస్, చార్మినార్ ఎక్స్ప్రెస్, నవజీవన్ ఎక్స్ప్రెస్, షిరిడి ఎక్స్ప్రెస్, కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు...తాళ్ల పూసపల్లి వద్ద గేట్ నెంబర్



79 ఎస్ నెంబర్ 428/10-12 వద్దా అండర్ పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని తెలిపారు...డోర్నకల్ రైల్వేస్టేషన్లో పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, కోణార్క్ ఎక్స్ప్రెస్, నాగర్సోల్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు...మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో తాము ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారితో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,జూలకంటి సీతారాం రెడ్డి తదితరులు ఉన్నారు

# మాలల మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 24) హుజురాబాద్. హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల మహా పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ జరిగింది.ఇందులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య,వెన్న రాజులు మాట్లాడుతూ....వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం 6-1 మెజారిటీతో ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన గైడ్ లైన్స్ అంబేద్కర్ ఆశయాలపై ఒక గొడ్డలిపెట్టుగా మారిందని అన్నారు. దళితులను రాజ్యాధికారానికి దూరం చేయాలన్న కుట్రతో ఓటు బ్యాంకు రాజకీ యాలకు తెరలేపి రాజకీయ పార్టీలను,ప్రభుత్వాలను ఒక వర్గం వారు పనిగట్టుకుని దళిత సమాజాన్ని తప్పుద్రోవ పట్టిస్తూ పబ్బం గడుపుకుంటు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని అన్నారు.వర్గీకరణ వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ "మాలల మహాపాదయాత్ర "కొనసాగుతుందని,ఈ పాదయాత్ర 25అక్టోబర్ 2024రోజున భద్రాచలం లో ప్రారంభమై హైదరాబాదులో నవంబర్ 1న బారీ భహిరంగ సభతో ముగుస్తుందన్నారు.ఈ పాదయాత్ర ఒక 1000 కిలోమీటర్లు,16 జిల్లాలు,36 నియోజక వర్గాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మహాత్మ జ్యోతిరావు పూలే మొదలగు నాయకుల స్ఫూర్తితో కొనసాగుతుందన్నారు.ఇట్టి పాదయాత్ర హుజురాబాద్ పట్టణానికి తేదీ 09.11 .2024 వ రోజున చేరుకుంటుందని,ఈ పాదయాత్రలో మాల,మాల ఉప కులాల ప్రజలు,



విద్యార్థులు,మహిళలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు సొల్లు బాబు, తోగరు స్వామి,పసుల స్వామి,కోడం నర్సింగం,కర్రె తిరుపతి,జూపాక నరసింహం, బందెల హరీష్, సొల్లు దశరథం,జూపాక శ్రీనివాస్,పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైనది కాదు

### మాజీ జెడ్పిటిసి ఆంగోతు లలిత హతిరాం, మాజీ ఎంపీటీసీ సోము సైదిరెడ్డి,మాజీ ఎంపీటీసీ కొనకంచి సత్యనారాయణ.

దామరచర్ల మండలం.అక్టోబర్ 24.(జనసముద్రం న్యూస్):

మండల పరిధిలోని యాదాద్రి పవర్ ప్లాంట్ సమీపం కొత్తపల్లి గ్రామ శివారులోని 66,67 సర్వే నెంబర్ భూమి కి మాజీ ఎమ్మెల్యే కు ఎటువంటి సంబంధం లేదని 23 ఎకరాల భూ కుంభకోణం అనుచరులు చేశారని ఆరోపణలో వాస్తవం లేదని మాజీ జెడ్పిటిసి ఆంగోతు హాతిరాం,మాజీ ఎంపిటిసి సోము సైదిరెడ్డి అన్నారు,భూకుంభకోణం చేశారని అధికార పార్టీకి చెందిన నాయకులు చేసిన ఆరోపణలను ఉద్దేశించి మండల కేంద్రంలోని మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వీరకోటిరెడ్డి నివాసంలో మాజీ జెడ్పిటిసి ఆంగోతు హతిరాం నాయక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు,ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ 1990-1991 సంవత్సరంలో ఇండియా సిమెంటు కు చెందిన తాళ్లవీరప్పగూడెం,కొత్తపల్లి శివారులో 66,67 సర్వేనెంబర్ లో మొత్తం భూమి 14 ఎకరాల 28 గుంటలు మాత్రమే ఉందన్నారు,ఈ భూమిని నాటి డివిజన్ సర్వేయర్ తో సర్వే చేయించి పట్టా భూమి అన్న తర్వాతనే మీ పార్టీకి చెందిన కోటయ్య అనే వ్యక్తి ఇండియా సిమెంట్ వద్ద కొనుగోలు చేశారని అన్నారు,ఆయన వద్ద నుండి ఆమటి రామాంజనేయులు,వింజం ముసలయ్య,సాదినేని శ్రీనివాసరావు ఎ 14.28 గుంటల భూమిని కొనుగోలు చేశారని అన్నారు,అలాగే మాజీ ఎంపీటీసీ సోము సైదిరెడ్డి మాట్లాడుతూ ఈ భూమిని సంబంధిత వ్యక్తులకు సమాచారం ఇవ్వకుండా వివరణ కోరకుండా ధరణిలో పట్టాలు రద్దు చేయడం దారుణమైన విషయమని అత్యంత బాధ కలిగించిందని అన్నారు,వాస్తవంగా పైన పేర్కొనబడిన వ్యక్తులు అట్టి భూమిని గతంలో ప్రభుత్వ డివిజన్ సర్వే అధికారులతో సర్వే చేయించి అన్ని నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేశారన్నారు,వారి పేర్లు గతం నుండే రెవిన్యూ రికార్డులలో వస్తున్న విషయాన్ని పరిశీలించాలని తెలిపారు,మాజీ సర్పంచ్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ విక్రయదారులు అయిన రైతుల వద్ద ఉన్న పాత పట్టాదారు పాస్ బుక్కులను పరిశీలించిన అనంతరమే కొనుగోలుకు ఒప్పుకున్నారని ఆ భూముల కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను ఆధారంగా మా వద్ద ఉన్నాయన్నారు,కానీ దామరచర్ల మండల రెవిన్యూ అధికారులు కొనుగోలు చేసిన వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయముతో ధరణిలో రిజిస్ట్రేషన్ ను రద్దు చేసినట్లు తెలపడం సరైన పద్ధతి కాదన్నారు,మాజీ ప్రజా ప్రతినిధిని అండగా భూములను పట్టా చేయించుకున్నట్లు తప్పుడు ప్రచారం చేసి మా మనోభావాలను దెబ్బతీశారని అన్నారు,ఇట్టి భూమి విభజన ప్రక్రియ అనగా ఆమటి రామాంజనేయులు తండ్రి గురువయ్య పేరు మీద పట్టా ఎ.6.14 గుంటలను 2022



సంవత్సరమున కొట్టెప్పు పద్మ తాళ్ల వీరప్పగూడెం,కొత్తపల్లి గ్రామం జాబిశెట్టి శ్రీనివాసరావు వద్ద కొనుగోలు చేయడం జరిగిందన్నారు,ఇందుకు సంబంధించిన ధరణి పాసు బుక్కు నెంబరు టి 28070090150 మంజూరు చేయడం జరిగిందన్నారు,అలాగే వింజం ముసలయ్య పేరున 5 ఎకరాలు 29 గుంటల భూమిని 2020 సంవత్సరంలోన బలుగూరి ఏసమ్మ తాళ్లవీరప్పగూడెం గ్రామం నివాసి రాయికింది చిన్నకోటయ్యల వద్ద కొనుగోలు చేయడం జరిగిందన్నారు,దీనికి ధరణి పాస్ బుక్ నెంబరు టి 28070090163 గల ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు,శ్రీనివాసరావు పేరు మీద ఉన్న 2.5 ఐదు గుంటల భూమిని 2023 సంవత్సరమున జమ్మిగుంపుల సైదమ్మ తాళ్లవీరప్పగూడెం గ్రామ వాసి వద్ద కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు,సంబంధించిన పాసు బుక్కు నెంబరు టీ 280 70090158 గల ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు,ఇదంతా రెవెన్యూ రికార్డు పహానిలోని 1999 సంవత్సరం నుంచి వస్తుందని రెవెన్యూ రికార్డులను పూర్తిగా పరిశీలించి ప్రభుత్వం పరంగా సర్వే చేయించిన అనంతరమే చలానా చెల్లించి భూమిని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు,అయినప్పటికీ సీలింగ్ భూమి అని చెప్పి ఏకపక్షంగా పట్టాలను రద్దుచేసి మాజీ ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సబబు కాదని అన్నారు,ఇట్టి భూమికి సంబంధించి మాజీ ప్రతినిధి ప్రమేయం ఉన్నదని ఇప్పుడు తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు,సంబంధిత కొనుగోలుదారులకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తారని కోర్టులో న్యాయం జరిగే వరకు పోరాడుతారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు పడిగెపాటి కోటిరెడ్డి,సోము సైదిరెడ్డి,ధనావత్ ప్రకాష్ నాయక్,కొణకంచి సత్యనారాయణ,లావూరు శ్రీను,ధీరావత్ పాచ్య నాయక్,మాలోతు బాలశంకర్,రామ్ సింగ్,లింగ నాయక్,రఫీ బాయ్,నాగు నాయక్,శ్రీను నాయక్,రామదాసు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దర్గా హజ్రత్ గఫ్ఫార్ ఖాద్రి రూహి బియాబాని గంధం ఊరేగింపు

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద గల దర్గా,హజరత్ గఫ్ఫార్ ఖాద్రీ ఊర్ఫ్ బియబాని 45వ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైనవి. సాయంత్రం 6,గంటలకు ఖాజి మోహల్ల దర్గా సజ్జద నషీన్ ఆంజద్ బియాబానీ ఇంటి వద్ద నుంచి భక్తి శ్రద్ద లతో గంధం ఊరేగింపు డబ్బు,వాయి ద్యాలతో రఫాయి,ఫకీర్ విన్యాసాలతో నాతే షరీఫ్ పఠిస్తు,ప్రారంభమై సమద్,చౌరస్తా జలీల్ పుర మీదుగా,హైదరాబాద్ చౌరస్తా నుంచి ఈద్గాలోని దర్గా వరకు కొనసాగింది.అనంతరం దర్గా వద్ద పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థన చేశారు.రాత్రి 8 గంటలకు,సజ్జాద నషిన్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం అనంతరం ఖవ్వాలి,ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమం లొ ఎండీ అబ్దుల్ సమీ ఎండీ అఫ్జల్ బియాబాని ఎండీ ఇఫ్తేఖార్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శానూర్ నాయకులు జలీల్ తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిడమర్తి ఇంద్ర బాబుకు ఘనసన్మానం

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 25(హుజూర్నగర్ ఆర్సి రిపోర్టర్ అల్వాల రవికుమార్)

తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అనుబంధం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా హుజూర్నగర్ పట్టణానికి చెందిన పిడమర్తి ఇంద్రబాబు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా హుజూర్నగర్ టౌన్ హాల్ నందు డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన మిత్ర బృందంతో ఇంద్ర బాబుకు శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందని ఇంద్ర బాబు మంచి మనసు మృదు స్వభావి తోటి వారు ఆపదలో ఉంటే ఆదుకునే వ్యక్తి సేవా గుణం కలవాడు ఇటువంటి మంచి మనసున్న మా ఇంద్రబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో బుల్లెద్దు అరుణ్ పాశం నరసింహారావు ఇట్టి మల్ల వినోద్ కామల్ల రాజా నూక తోటి ప్రమోద్ తాళ్ల ప్రసాద్ లచ్చి మల్లా హరీష్ ఉండేటి కిషోర్ కొల్లపూడి ఇసాక్ చుట్ట గోల నాగేందర్ శ్రీధర్ శ్రీనివాస్ విజయ్ సారధి తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 25,అక్టోబర్,2024

# ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

## శ్రీరాంపూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



జనసముద్రం న్యూస్ జైపూర్:
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ (ఐపీఎస్) మంచిర్యాల డిసిపి భాస్కర్ (ఐపీఎస్) జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గురువారం రోజున శ్రీరాంపూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో జైపూర్ పవర్ ప్లాంట్ లోని డిస్పెన్సరీ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ రక్తదాన శిబిరంలో సుమారుగా 210 మంది యువకులు రక్తదానం చేసినట్టు పోలీస్ అధికారులు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ జైపూర్ ఎస్సై శ్రీధర్ భీమారం ఎస్సై శ్వేత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రచ్చబండ గద్దె నిర్మాణ దాత యాదయ్యకు సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.24,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
వలిగొండ మండలం వెంకటాపురంలోని రచ్చబండ సమావేశ గద్దెను తన సొంత నిధులతో నిర్మించిన కర్నేకంటి యాదయ్యని గ్రామస్తులు గురువారం సన్మానించారు.ఈ సందర్భంగా కర్నేకంటి యాదయ్య మాట్లాడుతూ ఇదేవిధంగా గ్రామస్తులు తనకు సహకరిస్తే రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కాలువల మరమ్మత్తుల నిమిత్తం తన సొంత నిధుల నుండి సంవత్సరంకు లక్ష రూపాయలు విరాళంగా ఇస్తానని



అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# డేడ్ బాడీని గుర్తిస్తేనే హంతకులేవరో తేలనుంది : తూప్రాన్ డీఎస్పీ



జనసముద్రం న్యూస్ ,అక్టోబర్.24,
చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా.
డేడ్ బాడీని గుర్తిస్తేనే హంతకులేవరో తేలనుందని తూప్రాన్డీఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో హత్య చేసి యువకుడికి నిప్పుపెట్టారు. పోలీసులు విచారణ జరుపుతున్నారని, ముందుగా డేడ్ బాడీని ట్రేస్ చేసే పనిలో ఉన్నట్లు తెలిపారు. రక్త గాయాలు ఉండటంతో హత్య చేసి బాడీకి నిప్పుపెట్టినట్లు నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. విచారణలో అన్ని విషయాలు బయట పడుతాయన్నారు.

# పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి మెమోరండం అందజేసిన గోపి రజక

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 24)హుజురాబాద్.
హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజకుల స్థితిగతులు తెలిసిన తమరు రజకులు 77 సంవత్సరాలుగా ఎస్సీ జాబితాలో చేర్చాలనే పోరాటాన్ని బలపరుస్తూ మాకు మద్దతు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. 18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా ఉండటం కాంగ్రెస్ పార్టీ పుణ్యమే అని గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చి



రజకులకు న్యాయం చేయాలని కోరారు.
పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ రజకుల ఎస్సీ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

# అరేపల్లి బాబురావు గౌడ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ జల్లిపల్లి



జనసముద్రంన్యూస్,అక్టోబర్ 24 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం:
అశ్వారావుపేట గ్రామంలోని గీత కార్మికుడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆరేపల్లి బాబురావు గౌడ్ ఈ రోజు ప్రమాదవ సత్తూ చనిపోయిన వార్త తెలిసి వారి నివాసానికి వెళ్ళి అయన భౌతిక కాయానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాబురావు గౌడ్ భౌతిక కాయం మీద బిఆర్ఎస్ జెండా ను కప్పి సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని, బిఆర్ఎస్ పార్టీ అంటే తనకు చాలా ఇష్టం ఆని పార్టీ కోసం కష్టపడే ఒక మంచి వ్యక్తిని కొల్పోయినందుకు చాలా బాధగా ఉందన్నారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు,అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరాపు.సంపూర్ణ, గోవింద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు








ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 24, (జనసముద్రం న్యూస్) జన్నారం:- ఖానాపూర్ నియోజకవర్గం లోని లక్షిట్టిపేట వైపు నుండి టిఎస్ 19 జీ 7027 స్కూటీపై అందజా ఆరు గంటలకు జన్నారం వైపు వస్తున్న సమయంలో పైడిపల్లి దేవాలయం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీపై వస్తున్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై జరిగిన ప్రమాదంలో కట్ట కుంట్ల రాజన్న (48) మృతి చెందారు. తీవ్ర గాయాలైన ముల్కల రవీందర్ ను ఆసుపత్రికి తరలించారు. జన్నారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజ వర్ధన్ సమాచారం అందుకున్న జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్ ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలి..

## టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందించిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు...

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 24)హుజురాబాద్.
హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన నివేషణ స్థలాల సమస్యను పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులువిజ్ఞప్తి చేశారు.
గురువారం హైదరాబాదులోని గాంధీభవన్ లో ఆయననుమర్యాదపూర్వకంగాకలుసుకొనిసత్కరించారు. అనంతరం హుజురాబాద్ జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాలకు సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో-కన్వీనర్లుకాయిత రాములు,నిమ్మటూరి సాయికృష్ణలు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా హుజురాబాద్ లో



పాత్రికేయులుగా కొనసాగుతున్న తమకు గత ప్రభుత్వం కేసీ క్యాంపులో నివేశన స్థలాలను అందజేసిందని,దీనికి సంబంధించి నెలకొన్న కోర్టు సమస్యను ఈఎన్ సి సర్టిఫికెట్ అందించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షున్ని కోరినట్టు తెలిపారు. జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.
దీనిపై టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.మహేష్ కుమార్ గౌను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అడక్ కమిటీ సభ్యులు పోతరాజు సంపత్,సభ్యులు తాటిపాముల దేవేందర్ లు ఉన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు రెడ్యనాయక్ కు లేదు .

**- ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసింది బీఆర్ఎస్ పార్టీనే**
**- రైతులను నిరుద్యోగులను ముంచింది కెసిఆరే**
**- తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబమే బాగుపడింది**
**- నియోజకవర్గ వనరులను దోచుకుతున్న కుటుంబం రెడ్య నాయక్ ది .: ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్.**

జనసముద్రం (డోర్నకల్ డివిజన్)
17వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని మోపిన కేసీఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు. డోర్నకల్ ఎమ్మెల్యేగా 30 సంవత్సరాలు పాలించి డోర్నకల్ పట్టణానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేని రెడ్యనాయక్ డోర్నకల్ నడిబొడ్డున సమావేశాలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఏద్దేవ చేశారు. డోర్నకల్ కు వచ్చే నైతిక హక్కు రెడ్యానాయక్ కి లేదు. నియోజకవర్గంలో అభివృద్ధి లేకుండా వెనక బడి పోవడానికి ముఖ్య కారకుడే రెడ్యా అని తెలిపారు. ఓవైపు బియ్యం దందా మరోవైపు ఇసుక దందా చేసుకుంటూ నియోజకవర్గ వనరులను దోచుక తిన్నారని



తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు కాకముందే కేసీఆర్ చేసిన అప్పులో 56 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు కట్టిందని ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చుకుంటూ ప్రతి సమస్యను అధిగమించుకుంటూ ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ ప్రజల మన్నల్ని పొందుతుందని తెలిపారు 500 కే గ్యాస్, ఉచిత బస్సు, పేదలకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీలను అలాగే ఇందిరమ్మ ఇళ్లను కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని 10 ఏళ్లలో నిరుద్యోగులను పట్టించుకోని కేసీఆర్ వచ్చిన ఈ ఎనిమిది నెలలోనే దాదాపు 55వేల ఉద్యోగాలు నింపి దేశానికే ఆదర్శవంతమైన పాలన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. త్వరలోనే రైతులందరికీ రైతు భరోసా కూడా అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తెలియజేసేదని తెలిపారు .డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ డోర్నకల్ పట్టణానికి నియోజకవర్గానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి త్వరలో భారీగా నిధులు తేబోతున్నారని ఆ నిధులతో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ రైతు ధర్నాలో రైతులు కరువయ్యారని ధర్నాకు ప్రజలు ఎవరూ రాలేదని వచ్చినవారు పెయిడ్ కార్యకర్తలు మాత్రమేనని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా రైతులకు జరిగిందని మరి కొంతమందికి మరో నెలలో పూర్తిచేసి 31 వేల కోట్ల రూపాయల రైతు రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని ఇప్పటికే 18 వేల కోట్లు రుణమాఫీ చేసింది మరో 13 వేల కోట్లు మరో నెలలో పూర్తి చేయనుంది ఇలా ఓవైపు ఉద్యోగాలు మరోవైపులు రైతు సంక్షేమాలు మరోవైపు స్త్రీ సంక్షేమం మరోవైపు స్టార్ట్ కంపెనీలు హైదరాబాద్ అభివృద్ధి ఇలా ఒక్కొక్కటిగా ప్రతిదీ రాష్ట్ర బడ్జెట్ అనుకూలంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

# అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి

**- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్**
**- అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు : కార్పొరేటర్**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 24 అక్టోబర్:
మల్కాజిగిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని సాధుల్లా నగర్ ప్రధాన రహదారిని గురువారం జిహెచ్ఎంసి ఏఈ మధురిమ,వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ మౌలాలి మాజీ డివిజన్ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు ఎంఏ కుద్దూస్ తో కలిసి పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ షాదుల్లా నగర్ లో ప్రధాన రహదారిపై నిత్యం 24 గంటలు డ్రైనేజీ నీళ్లు పారుతుండడం ఇది హెచ్ ఎం డబ్ల్యు ఎస్



అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు . సంవత్సరాల తరబడి సమస్యలు తిష్ట వేసిన, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ అధికారుల పట్టించకపోవడాన్ని కార్పొరేటర్ తీవ్రంగా తప్పు పట్టారు. నిత్యం వేలమంది ప్రజలు ఈ రోడ్డు నుంచి వెళ్తారని, తాను కూడా నిత్యం ఇదే రోడ్డుని ఉపయోగిస్తున్నానని



ప్రధాన రహదారులపై మురుగునీరు పారుతుండడం చూసి కూడా, ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని యూజీడి అధికారులని ఏమనాలో అర్థం కావడం లేదని వీరు చేస్తున్న తప్పుకు ప్రజలు తమ పనితీరును తప్పు పడుతున్నారని అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులతో స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులను హెచ్చరించారు.

# ఈనెల 27న స్వేరోస్ జాతీయ సమావేశ బహిరంగ సభ

## పర్లపెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండిమున్సిపల్‌పట్టణకేంద్రంలో గురువారం రోజున స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 27న జరిగే స్వేరోస్ జాతీయ సమావేశం బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.
ఈ జాతీయ మహా సభలో వ్యాపార రంగంలో లాభాలు ఎలా సాధించాలి, వ్యాపారం ఎలా చేయాలి అనే అంశమే ప్రదానంగా నిపుణులైనవ్యాపారవేత్తల ద్వారా సలహాలుసూచనలు వారి అనుభవాలు తెలియజేయడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి తడగొండ ప్రవీణ్ కుమార్ పర్లపెల్లి వినోద్ చొప్పదండిపట్టణఅధ్యక్షులుకొత్తూరి శ్రావన్ మాచర్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాకుతో వ్యక్తి మృతి.



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:అక్టోబర్ 24:
మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన తుమ్మ రాజన్న అనే (44) రైతు బుధవారం విద్యుత్ షాక్ కొట్టి చనిపోయాడని ఎస్సై సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బుధవారం మద్యాహ్నం 3:00 గంటలకు గ్రామ శివారులో తన పంట పొలంకు నీరు పెట్టేందుకుకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదని కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా మోటారు వద్ద విద్యుత్ షాక్ తగిలి మృతిచెంది ఉండటంతో మృతదేహాన్ని లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య మమత పిర్యాదు మేరకు అదనపు ఎస్సై రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా చేయాలి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24
తెలంగాణ బిసి కమిషన్ ఆదేశాల మేరకు అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ సర్వే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు బీసీ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎర్రం శెట్టి నరసింహస్వామి అన్నారు.వారు మాట్లాడుతూ నవంబర్ రెండవ తేదీన హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు, ప్రజా సంఘాలతో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.
అన్ని బీసీ కులాల, సామాజిక వర్గాల, సర్వే పై వారి వారి కులాల లో ఉన్నటువంటి సమస్యలు రాజకీయ, ఆర్థిక, సామాజిక ,అభ్యర్థనలు వినతి పత్రాలు అందజేసేస్తారు అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మేట్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఒక్కొక్కరు 6 సెట్లు, పాటు అఫిడవిట్ (20/- రూపాయల నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై) సమర్పించాల్సి ఉంటుందన్నారు.
మహబూబాబాద్ జిల్లాలో ని అన్ని సామాజిక వర్గాల కులాల ప్రతినిధులు ప్రజలు గమనించి ఈ సమావేశంలో పాల్గొనవచ్చని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి ఒక ప్రకటనలు తెలిపారు.

# వరుస ఆఫర్లు వస్తున్నాయ్: నేహా ధూపియా



ప్రముఖ నటి, మోడల్ నేహా ధూపియా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తల్లి అయిన తర్వాత కూడా ఫిట్‌నెస్ సూత్రాలు పాటిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది ఈ హాట్ బ్యూటీ. ప్రెగ్నెన్సీ, డెలివరీ అనంతర పరిణామాలతో 25 కిలోల వరకు బరువు పెరిగిన నేహా.. వర్కవుట్లు, డైట్‌తో దాదాపు 23 కిలోలు తగ్గింది. అయితే, బరువు తగ్గడంలో తన టార్గెట్‌ను ఇంకా చేరుకోలేదని అంటున్నది. 2000 సంవత్సరంలో జపనీస్ సినిమాతో తెరపైకి వచ్చి తెలుగు, హిందీ, పంజాబీ, ఉర్దూ సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది నేహా. ఆమె నటించిన కామెడీ సినిమా 'బ్యాడ్ న్యూస్' ప్రేక్షకులను అలరించడానికి రెడీగా ఉంది. ఈ సందర్భంగా మీడియాతో కొన్ని సంగతులు షేర్ చేసుకుంది. '2018లో అంగద్ బేడీని పెండ్లి చేసుకున్నాను. మెహర్ (మొదటి సంతానం)కు జన్మనిచ్చిన తర్వాత కరోనా లాక్‌డౌన్ స్టార్ట్ అయ్యింది. ఇంటి దగ్గరే ఉన్నాను. డైట్ పాటించి బరువు తగ్గాను. మరో మూడేండ్లకు మరోసారి ప్రెగ్నెంట్ అయ్యాను. దాంతో మళ్లీ బరువు పెరిగాను. డెలివరీ తర్వాత లావుగా అవుతానా లేదా అనే దాని గురించి ఆలోచించలేదు.పిల్లలకు ఏడాది వచ్చేవరకు వారికి పాలిచ్చాను. ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టలేదు. 25 కిలోల వరకు బరువు పెరగడంతో సినిమా ఆఫర్లు రాలేదు. ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి ఏకంగా 23 కిలోలు తగ్గాను. ఇందుకోసం నేను పెద్దగా కష్టపడింది లేదు. రన్నింగ్ చేసేదాన్ని. జిమ్‌కు వెళ్లాను. షుగర్, ఫ్రై లాంటి వాటిని డైట్‌లో లేకుండా చూసుకున్నాను. రాత్రి 7 గంటలకు డిన్నర్ పూర్తి చేసేదాన్ని. ఇప్పటికీ ఇవే ఫాలో అవుతున్నా. బరువు తగ్గి ఫిట్‌గా మారిన తర్వాత ఆఫర్లు వస్తున్నాయ్' అని చెప్పుకొచ్చింది నేహా.



# నా పేరును వాడొద్దు.. రకుల్‌ప్రీత్ సింగ్

బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న ఓ మహిళ మరో మహిళపై వ్యాఖ్యలు చేయడం ఎంతగానో బాధించింది. మేమంతా మౌనంగా ఉండటాన్ని బలహీనతగా భావిస్తున్నారు. నాకు ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవు. మీ రాజకీయ మైలేజీ కోసం నా పేరును ఉపయోగించవద్దు. కళాకారులను రాజకీయ వికృత క్రీడలో భాగం చేయొద్దు. సంచలనాల కోసం వారిపై కల్పిత కథనాలను సృష్టించవద్దు రకుల్‌ప్రీత్ సింగ్.

# బేబీ జాన్‌లో అతిథిగా...



'బేబీ జాన్'కు అతిథి అయ్యారు సల్మాన్ ఖాన్. వరుణ్ ధావన్ హీరోగా తమిళ దర్శకుడు కాలీస్ దర్శకత్వం వహిస్తున్న హిందీ చిత్రం 'బేబీ జాన్'. హిందీలో కీర్తీ సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ తొలి చిత్రంలో నటి వామికా గబ్బి మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈ సినిమా డిసెంబరు 25న విడుదల కానుంది. కాగా 'బేబీ జాన్'లో సల్మాన్ ఖాన్ అతిథిపాత్రలో నటిస్తున్నారని, ప్రస్తుతం సల్మాన్%-%వరుణ్ ధావన్ కాంబినేషన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని బాలీవుడ్ సమాచారం. అంతేకాదు... సల్మాన్ ఖాన్%-%వరుణ్ ధావన్‌లపై వచ్చే యాక్షన్ సీన్స్‌ని మాత్రం ఈ చిత్రం నిర్మాతల్లో ఒకరైన దర్శకుడు అట్లీ తీస్తున్నారట. ఇక తమిళంలో విజయ్ హీరోగా అట్లీ దర్శకత్వం వహించిన హిట్ మూవీ 'తేరీ'కి హిందీ రీమేక్‌గా 'బేబీ జాన్' రూపొందుతోందనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్న 'సికందర్' చిత్రం వచ్చే ఏడాది ఈద్ సందర్భంగా విడుదల కానుంది.

# మొదట్లో బాధపడ్డా.. ఇప్పుడు అలవాటు పడ్డా..

దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ గుర్తింపు సాధించింది అందాలభామ ప్రియమణి. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా ఉన్నది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడింది. 'నేను మతాంతర వివాహం చేసుకున్నాను. దాంతో నాపై వచ్చినన్ని ట్రోల్స్ ఎవరి మీదా రాలేదు. నేనేదో దేశద్రోహం చేసినట్టు రెచ్చిపోయి మరీ కామెంట్లు పెట్టేవారు. మనసులు కలవడానికి కులమతాలు అడ్డుకావు. ముస్తాఫా రాజ్ నాకెంతోకాలంగా తెలుసు. మా అభిప్రాయాలు, అభిమతాలు కలిశాయి. పెద్దల అంగీకారం లభించింది. ఎనిమిదేండ్ల క్రితం ఇద్దరం పెళ్లితో ఒకటయ్యాం. ఈ రోజుకు కూడా మా పెళ్లి విషయంలో ట్రోల్స్ వస్తూనే ఉన్నాయంటే నమ్ముతారా!? మొదట్లో ఈ ట్రోల్స్ వల్ల బాధపడేదాన్ని. ఇప్పుడు అలవాటు పడిపోయా.' అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి. 'జవాన్'తో గత ఏడాది ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మైదాన్, ఆర్టికల్ 370 చిత్రాలు పెద్దగా ఆడలేదు. ఓటీటీలో విడుదలైన 'భామాకలాపం 2'కు మాత్రం మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు.



# తను వెడ్స్ మను మూడో పార్ట్‌లో ముగ్గురుగా?

కంగనా రనౌత్ కెరీర్‌లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన సినిమా 'తను వెడ్స్ మను'. కథానాయికగా కంగనాకు స్టార్ స్టేటస్‌ని కట్టబెట్టిన సినిమా ఇదే. ఇందులో కంగనా, మాధవన్‌ల నటనను ఎవరూ మరిచిపోలేరు. ఆనంద్ ఎల్.రాయ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి నేటికీ ఫ్యాన్స్ ఉన్నారు. ఈ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన 'తను వెడ్స్ మను రిటర్న్స్' కూడా మంచి హిట్ అయిన విషయం తెలిసిందే. త్వరలో 'తను వెడ్స్ మను' మూడో పార్ట్ రానున్నట్లు బీటౌన్‌లో వార్తలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో.. ఆ వార్తలు నిజమేననీ, పార్ట్ 3కి సన్నాహాలు జరుగుతున్నాయని దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ సినిమా విషయంలో ఆసక్తిని రేకెత్తిస్తున్న మరో విషయం ఏంటేంటే.. ఈ మూడో పార్ట్‌లో కంగనా ఏకంగా త్రిపాత్రాభినయం చేస్తున్నదట. మూడు భిన్నమైన పాత్రల్లో ఆమె కనిపించనున్నట్టు బాలీవుడ్ మీడియా కోడై కూస్తున్నది. ఇది కంగనా అభిమానులకు నిజంగా శుభవార్తే.





# అప్పుడో ఇప్పుడో ఎప్పుడో..

నిఖిల్ హీరోగా, సుధీర్‌వర్మ దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటైర్టైనర్‌కి 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. ఈ ఏడాది దీపావళి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. నిఖిల్ ట్కస్టైలిష్‌గా, రుక్మిణీ వసంత్ గ్లామరస్‌గా.. ఇద్దరూ కలిసి నడుస్తూ ఈ లుక్‌లో కనిపిస్తున్నారు. సుధీర్‌వర్మ, నిఖిల్ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన స్వామిరారా, కేశవ చిత్రాలను మించేలా ఈ సినిమా ఉంటుందని, కచ్చితంగా వీరిద్దరికీ ఇది హ్యాట్రిక్ హిట్ అవుతుందని నిర్మాత నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంశ కౌశిక్, హర్ష చెముడు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రిచర్డ్ ప్రసాద్, సంగీతం: కార్తీక్, నేపథ్య సంగీతం: సన్నీ.ఎం.ఆర్, సహనిర్మాతలు: యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రహ్మణ్యం, సమర్పణ: బాపినీడు, నిర్మాణం: ఎస్.వి.సి.సి.ప్రొడక్షన్స్.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram